- జాతీయ భద్రతా సలహాదారుగా మళ్లీ దోవల్
- ఆధార్ ఉచిత అప్‌డేట్ గడువు మరోసారి పెంపు
- మస్క్‌పై మాజీ ఉద్యోగినుల లైంగిక వేధింపుల కేసు
- ఐస్‌క్రీమ్‌లో బొటనవేలు.. ముంబైలో ఘటన
- ముగ్గురికి 15 లక్షల సుపారీ..దర్శన్‌పై ఆరోపణ

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 14.6.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 351 ‖ వెల (Price) రూ.6.50 | అష్టమి

శుక్రవారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-51. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: అష్టమి రాత్రి 12-04 వరకు. నక్షత్రం: ఉత్తరఫల్గుణి పూర్తి. వర్జ్యం: పగలు 1-16 నుంచి పగలు 3-05 వరకు. రాహుకాలం: ఉదయం 10-37 నుంచి పగలు 12-16 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-20 నుంచి ఉదయం 12-16 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-42 నుంచి పగలు 1-35 వరకు. అమృతకాలం: రాత్రి 12-06 నుంచి రాత్రి 1-54 వరకు. మిథున సంక్రమణం రాత్రి 12-27 గంటలకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..




# ఇవి సర్కారీ ఎర్రజెండాలు!

## అప్పు తీర్చలేదని సహకార బ్యాంకు సిబ్బంది నిర్వాకం

### పొలంలో జెండాలు పాతి.. వేలం వేస్తున్నట్టు ఫ్లెక్సీ ఏర్పాటు

రైతుభూమిలో ఎర్రజెండాలు..! అయితే వీటిని పాతింది ప్రభుత్వమే. పంట రుణాల వసూలుకు కర్కశంగా వ్యవహరిస్తున్న బ్యాంకర్లు.. రైతులను దారుణంగా అవమానిస్తున్నారు. తాజాగా ఓ రైతు అప్పు చెల్లించలేదని అతడి భూమిలో సహకార బ్యాంకు అధికారులు ఎర్రజెండాలు పాతారు. కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం పొల్కంపేకు చెందిన రైతు రాజశేఖర్‌రెడ్డి మండల కేంద్రంలోని సహకార బ్యాంకులో తన భూమిని తనఖా పెట్టి అప్పు తీసుకున్నాడు. సకాలంలో అప్పు చెల్లించకపోవడంతో సొసైటీ అధికారులు రికవరీకి దిగారు. పంట దిగుబడి రాలేదని, ప్రభుత్వ సాయమూ అందలేదని ఎంత చెప్పినా వినలేదు. అసలు, వడ్డీతో కలిపి రూ.7.86 లక్షలు కావడంతో రైతు భూమిని వేలం వేయాలని నిర్ణయించారు. ఈ మేరకు డీసీసీబీ అసిస్టెంట్ మేనేజర్ భూపాల్‌రెడ్డి, స్థానిక బ్యాంకు మేనేజర్ కుమారస్వామి ఆధ్వర్యంలో బ్యాంకు సిబ్బంది గురువారం ఆయన పొలంలో ఎర్రజెండాలు పాతారు. 20వ తేదీన భూమిని వేలం వేయనున్నట్టు ఫ్లెక్సీని కూడా ఏర్పాటు చేశారు.





# సిరుల మరమగ్గం తుక్కు కింద తూకం

> 7

సాంచా సప్పుళ్లతో సిరులు పొంగిన నేల.. ఇప్పుడు ఉరితాడు ముందు ఊగిసలాడుతున్నది. బంగారు వర్ణాల చీరలతో మెరిసిన మరమగ్గాలు.. ఇప్పుడు తుక్కు కింద తూకమవుతున్నాయి. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన బతుకమ్మ చీరల ఆర్డర్లతో జరీపోగై నవ్విన నేతన్న.. ఇప్పుడు ఆదుకునేవారు లేక రోడ్డునపడ్డాడు. ఏటా రూ.350 కోట్ల విలువైన వస్త్ర ఆర్డర్లతో చేతినిండా పనితో వెలుగు వెలిగిన సిరిసిల్లలో ఇప్పుడు 30వేల సాంచాలు మూలనపడ్డాయి. ఇనుప సామాన్ల షాపునకు తరలిపోతున్నాయి. ఇప్పటికే 500 సాంచాలు స్క్రాప్ కింద అమ్మేశారు. సిరిసిల్లలో ఇప్పుడిది రోజూ కనిపిస్తున్న దృశ్యం. బతికిచెడిన చేనేత పరిశ్రమ దుస్థితికి నిలువెత్తు సాక్ష్యం.

# రుణమాఫీ కొందరికే?

## షరతులు, కోతలు విధించే యోచనలో కాంగ్రెస్ సర్కార్

### పీఎం కిసాన్ నిబంధనలను రుద్దితే సగం మందికి రానట్టే!

### ఇదే జరిగితే 37 లక్షల మంది అన్నదాతలు పథకానికి దూరం

- ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, ఐటీ రిటర్న్ దాఖలు చేసేవారు రుణమాఫీకి దూరమయ్యే అవకాశం
- ఎన్నికల సమయంలో అందరికీ ఇస్తామని హామీ
- ఇప్పుడేమో నిబంధనలు మార్చి కోతపెట్టే యత్నం
- హామీల భారం మోయలేక కొర్రీలు పెట్టే పనిలో!

రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామంటూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చింది. తొలుత డిసెంబర్ 9నే చేస్తానని నమ్మబలికి.. ఆ తర్వాత తేదీలు మార్చుకుంటూ వచ్చింది. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ హామీని మళ్లీ ప్రస్తావిస్తూ.. ఆగస్టు 15కల్లా రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. ఊరూరా దేవుళ్లపై ఒట్లు కూడా వేశారు. తీరా ఓట్లపండుగ పూర్తయ్యాక.. పథకానికి నిబంధనలు రూపొందించే పనిలో ప్రభుత్వం నిమగ్నమైంది. కొర్రీలు విధించి, కోతలు పెట్టి హామీల భారం తగ్గించుకునేందుకు సిద్ధమైందని సమాచారం.



హైదరాబాద్, జూన్ 13 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల అక్కర తీరడంతో కాంగ్రెస్ ప్రభుత్వం హామీల భారాన్ని తగ్గించుకునే పనిలో పడింది. రూ.2లక్షల రైతు రుణమాఫీని కొందరికే వర్తింపజేసేలా కొత్త కొత్త నిబంధనలను వర్తింపజేసే ఆలోచన చేస్తున్నది. రుణమాఫీలో కోతలు పెట్టి, షరతులు వర్తింపజేసి 'మమ' అనిపించేందుకు సిద్ధమవుతున్నది. దీంతో ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు, ఐటీ రిటర్న్స్ దాఖలు చేస్తున్న వ్యక్తులు తదితరులంతా రుణమాఫీకి దూరమయ్యే అవకాశం ఉన్నది. ఆగస్టు 15లోగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో అందుకు అవసరమైన

> 2వ పేజీలో




# ఆ 1563 మందికి మళ్లీ నీట్

- వారికిచ్చిన గ్రేస్ మార్కులు ఉపసంహరణ
- నీట్ - యూజీపై సుప్రీంకు కేంద్రం వెల్లడి
- లీక్‌పై ఆధారాల్లేవు : కేంద్రమంత్రి ప్రధాన్
- సుప్రీం పర్యవేక్షణలో విచారించాలి: విపక్షం

న్యూఢిల్లీ, జూన్ 13: వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన నీట్ - యూజీ పరీక్షపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నది. పరీక్షా సమయం కోల్పోయారనే కారణంతో 1,563 మంది విద్యార్థులకు కలిపిన గ్రేస్ మార్కులను ఉపసంహరించుకుంటున్నట్టు పేర్కొన్నది. వీరికి జూన్ 23న మళ్లీ పరీక్ష నిర్వహించి, జూన్ 30న ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) వెల్లడించాయి. మే 5న జరిగిన నీట్ - యూజీ పరీక్షలో గతంలో ఎన్నడూ లేని విధంగా 67 మంది 100 శాతం మార్కులతో

> 12వ పేజీలో

# భవిష్యత్తుకు రోడ్‌మ్యాప్

## త్వరలో బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం.. పార్టీ కార్యాచరణపై అధినేత కేసీఆర్ సుదీర్ఘ కసరత్తు

### పార్టీ, పార్టీయేతర ప్రముఖులతో సమాలోచనలు.. కార్యకర్తలు, అనుబంధ సంఘాలకు శిక్షణ శిబిరాలు




హైదరాబాద్, జూన్ 13 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో మారిన పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తు కార్యాచరణపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయటంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మేధో మథనం చేస్తున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ముగియడంతో పార్టీపరంగా చేపట్టాల్సిన రాజకీయ కార్యాచరణపై సుదీర్ఘంగా సమాలోచనలు చేస్తున్నారు. నాలుగైదు రోజులుగా ఇదే పనిలో నిమగ్నమయ్యారు. వివిధ రంగాల ప్రముఖులు, మేధావులు, సహచర ఉద్యమకారులు, పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులు, లోక్‌సభ మాజీ సభ్యులు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్రస్థాయి కార్పొరేషన్ల మాజీ సభ్యులు, సోషల్ మీడియా కన్వీనర్లు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులతో పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై విస్తృతంగా సమాలోచనలు జరుపుతున్నట్టు ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి.

**త్వరలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం**

నాలుగైదు రోజులుగా వివిధ రంగాల ప్రముఖులు, ఉద్యమకారులు, మేధావులు, పార్టీ నేతల నుంచి వస్తున్న సూచనలను పరిగణనలోకి తీసుకొని, వాటిని పార్టీ విస్తృతస్థాయి సమావేశం ముందు చర్చకు పెట్టి అనంతరం భవిష్యత్తు కార్యాచరణకు రూపకల్పన చేయాలనే ఆలోచనలో కేసీఆర్ ఉన్నట్టు సమాచారం. పార్టీ జిల్లా అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులు, లోక్‌సభ మాజీ సభ్యులు, రాష్ట్రస్థాయి కార్పొరేషన్ల మాజీ చైర్మన్లతో త్వరలో పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని

> 3వ పేజీలో

# గొర్రెల పథకంపై ఈడీ ఆరా!

- కేసు వివరాలు కావాలంటూ పశుసంవర్ధకశాఖకు లేఖ
- అన్నీ ఆరోపణలే.. ఆధారాలేవి?
- రాజకీయ కక్షసాధింపులో భాగమేనంటూ విమర్శలు

> 3

# ఉపాధి ఉద్యోగులకు పేస్కేల్ కలేనా?

- 18 సంవత్సరాలుగా వెట్టిచాకిరి
- 12 వేల మంది ఉద్యోగుల ఎదురుచూపులు
- ప్రజావాణిలోనూ పలుమార్లు విజ్ఞప్తులు
- సీఎం హామీ ఇచ్చినా పడని ముందడుగు
- ఇంకా అందని మే నెల వేతనాలు

> 3

# ఏపీలో పింఛను రూ.4 వేలు

- ఐదు కీలక ఫైళ్లపై సంతకాలు చేసిన సీఎం చంద్రబాబు
- 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ

> 10








